పారదర్శకంగా జగన్ పాలన

- డీసీసీబీ చైర్మన్ పీవీఎల్ నర్సింహరాజు
- దుంపగడపలో గడప గడపకు మన ప్రభుత్వం



సంక్షేమ పథకాల బుక్‌లెట్‌ను అందిస్తున్న డీసీసీబీ చైర్మన్ పీవీఎల్ నర్సింహరాజు

ఆకివీడు : పారదర్శకంగా సంక్షేమ పథకాల్ని లబ్ధిదారులకు అందజేస్తూ, అవినీతికి తావులేని పాలన అందజేస్తున్న ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి పరిపాలన కొనసాగాలని ప్రతి గడపలో ప్రజలు కోరుకుంటున్నారని డీసీసీబీ చైర్మన్ పీవీఎల్ నర్సింహరాజు చెప్పారు. దుంపగడప గ్రామంలో బుధవారం గడపగడపకు మన ప్రభుత్వం కార్యక్రమం నిర్వహించారు. సంక్షేమ పథకాల్ని వివరిస్తూ లబ్ధిదారులకు కరపత్రాలు అందజేశారు. ఈ సందర్భంగా పీవీఎల్ నర్సింహరాజు మాట్లాడుతూ ప్రజలు ఆర్థికంగా బలపడాలని, వారి ఆర్థిక స్థితి మెరుగుపడినప్పుడే రాష్ట్రం ఆర్థికంగా బలపడుతుందని సీఎం వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి సంక్షేమ పథకాల్ని అందజేస్తున్నారని చెప్పారు. అర్హులందరికీ పథకాలు అందుతాయని, పథకాలు నిలిచిపోవడం అనేది అవాస్తవమన్నారు. పథకాల అమలుకు ఏర్పాటు చేసిన నియమాల ప్రకారం కరెంట్ బిల్లులు పెరగకుండా చూసుకోవాలని సూచించారు. సెంటు భూమి ఇవ్వలేని నాయకులు నేడు ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి ఇళ్లు కట్టించి ఇస్తుంటే చూడలేక, ఓర్వలేక ఆరోపణలు చేస్తున్నారని పీవీఎల్ అన్నారు. రైతు భరోసా పథకం రైతులకు ఎంతగానో ఉపయోగపడుతుందని చెప్పారు. ఖరీఫ్‌లో ధాన్యం అమ్మిన రైతులకు సకాలంలో సొమ్ము చెల్లించడంతో ఈ ఏడాది సంక్రాంతి పండుగల్ని ఎంతో ఆనందంగా జరుపుకున్నారని చెప్పారు. కార్యక్రమంలో జెడ్పీటీసీ వేగేశ్న వెంకట్రాజు(యండగండి శ్రీను), నగర పంచాయతీ చైర్‌పర్సన్ జామి హైమావతి, నగర పంచాయతీ చీఫ్ విప్ పడాల శ్రీనివాసరెడ్డి, వైస్ చైర్మన్ పుప్పాల పండు, మండల సర్పంచ్‌ల చాంబర్ అధ్యక్షురాలు గాలి సామ్రాజ్యం, ఎంపీటీసీలు పిన్నమరాజు సూర్యనారాయణరాజు, సాగ్రా నాగబాబు, జి.ధనరాజు, అట్లూరి సంజయ్, తవిటినాయుడు, కొట్టు మాణిక్యాలరావు, కొయ అయ్యన్న, కురెళ్ల పోలు, కవిటం సుబ్రహ్మణ్యం, కె.వీరన్న, మాజీ సర్పంచ్‌లు కవిటం రామకృష్ణ, నాయకులు నంద్యాల సీతారామయ్య, కేశిరెడ్డి మురళీ, ఎండీ. మదనీ, సిద్ధిక్, జక్కీ, మోరా జ్యోతి, కఠారి కేశవ, రాము, రఘుప్రసాద్, తదితరులు పాల్గొన్నారు.

ఎన్నార్పీ అగ్రహారంలో డ్రోన్ సర్వే



ఎన్నార్పీ అగ్రహారంలో డ్రోన్ సర్వే చేస్తున్న దృశ్యం

ఉండి : జగనన్న భూహక్కు, భూరక్ష కార్యక్రమంలో భాగంగా జీపీఎస్ ద్వారా గ్రామ సరిహద్దులు గుర్తించేందుకు బుధవారం ఎన్నార్పీ అగ్రహారంలో డ్రోన్ సర్వే కార్యక్రమాన్ని నిర్వహించారు. సర్పంచ్ సూరవరపు కనకదుర్గ, ఎంపీటీసీ మున్నలూరి సువర్ణలక్ష్మీ, పంచాయతీ కార్యదర్శి జేవీటీ నాయుడు తదితరులు ఈ కార్యక్రమాన్ని పర్యవేక్షించారు. సూరవరపు వెంకటాచార్యులు, మున్నలూరి శ్రీనివాస్, వార్డు సభ్యులు, సచివాలయ అధికారులు పాల్గొన్నారు.

జగనన్న కాలనీలో ప్రతి ఇంటికీ ఉచిత విద్యుత్ కనెక్షన్

- తాళ్లకోడులో 793 ఇళ్లకు విద్యుత్ కనెక్షన్లు
- ట్రాన్స్‌ఫార్మర్లను ప్రారంభించిన డీసీసీబీ చైర్మన్ పీవీఎల్ నర్సింహరాజు



కుప్పనపూడి శివారు తాళ్లకోడులో ట్రాన్స్‌ఫార్మర్‌ను ప్రారంభించిన డీసీసీబీ చైర్మన్ పీవీఎల్

ఆకివీడు : జగనన్న కాలనీల్లో ఇళ్ల నిర్మాణం పూర్తి చేసుకున్న లబ్ధిదారులందరికీ ఉచితంగా విద్యుత్ కనెక్షన్ ప్రభుత్వం ఇస్తోందని డీసీసీబీ చైర్మన్ పీవీఎల్ నర్సింహరాజు చెప్పారు. కుప్పనపూడి శివారు తాళ్లకోడులోని జగనన్న కాలనీలో కొత్తగా ఏర్పాటు చేసిన విద్యుత్ ట్రాన్స్‌ఫార్మర్లను బుధవారం ఆయన ప్రారంభించారు. ఈ సందర్భంగా పీవీఎల్ నర్సింహరాజు మాట్లాడుతూ తాళ్లకోడు కాలనీలో 3,150 ఇళ్ల నిర్మాణానికి అనుమతి మంజూరు కాగా ఇప్పటికే 203 ఇళ్లు పూర్తయ్యాయని, మరో 590 ఇళ్ల నిర్మాణాలు వివిధ దశల్లో ఉన్నాయని చెప్పారు. కాలనీలో 40కి పైగా ట్రాన్స్‌ఫార్మర్లు, ఒక సబ్ స్టేషన్ నిర్మించనున్నట్లు చెప్పారు. లబ్ధిదారులందరికీ ఉచితంగా సర్వీస్ వైర్, మీటరు, బోర్డు అందజేస్తున్నామన్నారు. కనెక్షన్‌కు చెల్లించాల్సిన డిపాజిట్ కూడా ఉచితమేనని పీవీఎల్ నర్సింహారాజు చెప్పారు. మిగిలిన ప్రాంతాల్లోని లబ్ధిదారులు కూడా వేగంగా ఇళ్ల నిర్మాణం పూర్తి చేసి, ఉచిత కనెక్షన్ పొందాలని ఆయన విజ్ఞప్తి చేశారు. కార్యక్రమంలో నగర పంచాయతీ చైర్‌పర్సన్ జామి హైమావతి, వైస్ చైర్మన్ వంగా జ్యోత్స్న, పుప్పాల పండు, ఎంపీటీసీ బంటుమిల్లి పుణ్యవతి, మండల వ్యవసాయ సలహా కమిటీ చైర్మన్ నంద్యాల సీతారామయ్య, త్రిసభ్య కమిటీ చైర్మన్ కేశిరెడ్డి మురళీ, గ్రామ వైఎస్సార్ సీపీ అధ్యక్షుడు మెంటే లక్ష్మణరావు, కౌన్సిలర్లు మోటుపల్లి కుమారి, నిమ్మల నాగు, ఎండీ. జక్కీ, మాజీ జెడ్పీటీసీ మన్నే పోతరాజు, షేక్ హుస్సేన్, మోటుపల్లి రాజు, పీ.వెంకన్న, నాగరాజు, విద్యుత్ డీఈ పీర్ అహ్మద్ ఖాన్, ఏడీ రాంబాబు, ఏఈ ప్రసాదరాజు పాల్గొన్నారు.

ఘనంగా పైళ్లమ్మ జాతర ప్రారంభం



పైళ్లమ్మ జాతరలో పాల్గొన్న సర్పంచ్ వెంకటసోమరాజు ,గ్రామ పెద్దలు

ఉండి : ప్రసిద్ధిగాంచిన చిలుకూరు పైళ్లమ్మ అమ్మవారి జాతర ఉత్సవం బుధవారం ఘనంగా ప్రారంభమైంది. ఆలయ చైర్మన్, గ్రామ సర్పంచ్ ముదునూరి వెంకటసోమరాజు ఆధ్వర్యంలో రెండు రోజులపాటు ఈ జాతరను నిర్వహించనున్నారు. ఈ సందర్భంగా అమ్మవారికి విశేష పూజలు నిర్వహించారు. బుట్టబొమ్మలు, కళారూపాలు, తీన్‌మార్, డప్పువాయిద్యాలు, గరగ నృత్యాలు, మందుగుండు కాల్పులతో జాతర సందడిగా సాగింది. గ్రామస్తులతోపాటు పరిసర గ్రామ ప్రాంత ప్రజలు ఈ జాతర మహోత్సవంలో ఉత్సాహంగా పాల్గొని అమ్మవారిని దర్శించుకున్నారు. జాతర ముగింపు గురువారం నిర్వహించనున్న అఖండ అన్నసమారాధనకు భక్తులు పెద్ద సంఖ్యలో తరలిరావాలని సర్పంచ్ కోరారు. కార్యక్రమంలో వైఎస్సార్ సీపీ సీనియర్ నాయకుడు చేకూరి శ్రీనివాసరాజు (బోసురాజు), ఉండి ఏఎంసీ మాజీ చైర్మన్ మంతెన వెంకటనర్సింహరాజు, రుద్రరాజు బలరామరాజు, వేగేశ్న దిలీప్‌రాజు, పెన్మెత్స భీమరాజు, అల్లూరి వెంకట్రాజు(బుజ్జీ), బుచ్చిరాజు శ్రీనురాజు, ఫణీ, ఆలయ కమిటీ, గ్రామ పెద్దలు పాల్గొన్నారు.

విద్యతో పాటు క్రీడల్లోనూ రాణించాలి



లోసరి గ్రామంలో క్రికెట్ టోర్నమెంట్ విజేతకు బహుమతి అందిస్తున్న దృశ్యం

భీమవరం అర్బన్: విద్యార్థులు విద్యతోపాటు క్రీడల్లోనూ రాణించాలని సర్పంచ్ జల్లా కొండయ్య అన్నారు. భీమవరం మండలంలోని లోసరి గ్రామంలో మూడు రోజుల పాటు నిర్వహించిన క్రికెట్ పోటీలు బుధవారంతో ముగిశాయి. ఈ సందర్భంగా సర్పంచ్ జల్లా కొండయ్య మాట్లాడుతూ గ్రామస్థాయి నుంచి ఎంతోమంది క్రీడాకారులు తమ ప్రతిభను చాటి రాష్ట్ర, దేశ, అంతర్జాతీయ స్థాయిలో రాణించి పేరు ప్రఖ్యాతలు తీసుకువస్తున్నారన్నారు. క్రీడల్లో రాణించిన క్రీడాకారులకు ప్రభుత్వం స్పోర్ట్స్ కోటా ఉద్యోగాలు కల్పిస్తుందని విద్యార్థులు చిన్నతనం నుంచే క్రీడలపై మక్కువ పెంచుకోవాలన్నారు. ప్రతి రోజు ఒక గంట పాటు క్రీడలు ఆడటం వల్ల ఒత్తిడి దూరమై మానసిక ప్రశాంతత చేకూరుతుందన్నారు. మండల స్థాయిలో నిర్వహించిన ఈ క్రికెట్ టోర్నమెంట్‌లో 8 టీములు పాల్గొన్నాయి. తిరుమాని దుర్గరాజు కెప్టెన్‌గా ప్రాతినిధ్యం వహించిన టీం ప్రథమ బహుమతి రూ. 10 వేలు, షీల్డ్ గెలుపొందారు. కొల్లాటి సురేష్ కెప్టెన్‌గా ప్రాతినిధ్యం వహించిన టీం ద్వితీయ బహుమతిగా రూ. 5 వేలు, షీల్డ్ అందుకున్నారు.అందించారు. ఈ కార్యక్రమంలో ఒడుగు నారాయణమూర్తి, మోకా రాజు, జల్లా నారాయణమూర్తి, తిరుమాని కిరణ్ కుమార్ పాల్గొన్నారు.

సేంద్రియ వ్యవసాయం మేలు



చెరుకుమిల్లిలో నిర్వహించిన పొలంబడిలో రైతులకు సూచనలిస్తున్న ఏడీఏ శ్రీనివాసరావు

ఆకివీడు : పురుగుమందుల వాడకాన్ని తగ్గించాలని ఏడీఏ కే.శ్రీనివాసరావు సూచించారు. మండలంలోని చెరుకుమిల్లి గ్రామంలో బుధవారం పొలంబడి కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా ఏడీఏ మాట్లాడుతూ రైతులు అనవసరంగా పురుగు మందుల్ని అధికంగా వినియోగించి ఆర్థికంగా ఇబ్బందులకు గురవుతున్నారన్నారు. రసాయనిక పదార్థాలు బియ్యం గింజల్లోకి ప్రవేశించి, వాటిని భుజించడం ద్వారా మనం వివిధ రోగాల బారిన పడుతున్నామన్నారు. పురుగుమందుల వాడకాన్ని తగ్గించి సేంద్రీయ ఎరువుల వాడకంను అధికం చేయాలన్నారు. ఏఓ ఎమ్మార్పీ ప్రియాంక మాట్లాడుతూ రబీ సాగులో ఈ-క్రాప్‌నమోదు, ఈకేవైసీ నమోదు తప్పనిసరిగా చేయాలని సూచించారు. కార్యక్రమంలో రైతులకు సాంకేతిక పరిజ్ఞానంపై పరీక్షలు నిర్వహించారు. వీఏఏ రాంప్రసాద్, రైతులు పాల్గొన్నారు.

ఎస్ఆర్‌కేఆర్ కళాశాల అసిస్టెంట్ ప్రొఫెసర్ శాంతికి పీహెచ్‌డీ



పీహెచ్‌డీ పొందిన శాంతిని అభినందిస్తున్న దృశ్యం

సాక్షి, భీమవరం: భీమవరం ఎస్ఆర్‌కేఆర్ ఇంజనీరింగ్ కళాశాలలో అసిస్టెంట్ ప్రొఫెసర్‌గా పని చేస్తున్న గొట్టుముక్కల శాంతికి ఆంధ్ర యూనివర్సిటీ అప్లైడ్ మ్యాథమెటిక్స్‌లో పీహెచ్‌డీ ప్రదానం చేసిందని ప్రిన్సిపాల్ డాక్టర్ ఎం జగపతిరాజు చెప్పారు. బుధవారం కళాశాలలో యాజమాన్యం తరపున శాంతిని కళాశాల ఉపాధ్యక్షుడు సాగి విఠల్ రంగరాజు, జగపతి రాజును ఘనంగా సత్కరించిన సందర్భంగా జగపతిరాజు వివరాలను వివరించారు. ఆంధ్ర యూనివర్సిటీ రీసెర్చ్ డైరెక్టర్ డాక్టర్ టి లింగరాజు, జాయింట్ రీసెర్చ్ డైరెక్టర్ డాక్టర్ సీయస్ బి రావు పర్యవేక్షణలో చేసిన పరిశోధనకు పీహెచ్‌డీ దక్కిందన్నారు. అనంతరం శాంతిని విఠల్‌రంగరాజు, జగపతిరాజు, డి వెంకటపతిరాజు తదితరులు అభినందించారు.

ఘనంగా పూర్వ విద్యార్థుల సమ్మేళనం



ఆర్ఆర్ డీఎస్ కళాశాలలో కలిసిన 2007 బ్యాచ్ డిగ్రీ విద్యార్థులు

సాక్షి, భీమవరం: వారంతా తాము చదువుకున్న కళాశాలలో 15 ఏళ్ల తర్వాత మళ్లీ కలుసుకున్నారు. 2004 నుంచి 2007 సంవత్సరం వరకు ఆర్ఆర్ డీఎస్ కళాశాలలో డిగ్రీ చదువుకున్నారు. 2007 బ్యాచ్ పూర్వ విద్యార్థుల ఆత్మీయ సమ్మేళన కార్యక్రమాన్ని బుధవారం కళాశాల ఆవరణలో ఘనంగా నిర్వహించారు. తొలుత తమకు విద్య నేర్పిన గురువులను పూర్వ విద్యార్థులు కలిసి ఘనంగా సన్మానించారు అనంతరం పూర్వ విద్యార్థులంతా తాము ఏ రంగాల్లో స్థిరపడ్డారో వాటికి సంబంధించిన వివరాలను ఒకరికొకరు పంచుకున్నారు. అనంతరం అందరూ కలిసి సహపంక్తి భోజనాలు చేశారు. తమ పూర్వ విద్యార్థుల సమ్మేళన కార్యక్రమాన్ని పదిలంగా గుర్తుండిపోయేలా వీడియోలు, చిత్రాలను తీసుకుని భద్రపరుచుకున్నారు. తాము చదువుకున్న కళాశాల అభివృద్ధికి సహకారం అందించాలని ఈ సందర్భంగా వారు నిర్ణయించుకున్నారు.

'శత గీత రసగుళికలు' పుస్తకావిష్కరణ



శత గీత రసగుళికలు పుస్తకాన్ని ఆవిష్కరిస్తున్న దృశ్యం

పాలకోడేరు : ప్రముఖ రచయిత మంతెన అచ్యుత రామరాజు రచించిన శత గీత రసగుళికలు పుస్తకావిష్కరణ మంగళవారం రాత్రి కోరుకొల్లులో నిర్వహించారు. భీమవరానికి చెందిన ప్రముఖ వైద్యుడు పీఆర్‌కె వర్మ ఈ పుస్తకాన్ని ఆవిష్కరించారు. తన తల్లిదండ్రులు మంతెన నర్సింహరాజు, లీలావతమ్మకు ఈ పుస్తకాన్ని రచయిత మంతెన అచ్యుత రామరాజు అంకితం చేశారు. వంద గీతాలు రచించి ప్రథమ ముద్రణ చేసి ప్రముఖుల చేత ఆవిష్కరించిన రచయితకు ఈ సందర్భంగా పలువురు అభినందనలు తెలిపారు. ఈ కార్యక్రమానికి వ్యాఖ్యాతగా సినీ ఆర్టిస్ట్ శ్రీనివాస్ వ్యవహరించగా, సర్పంచ్ మంతెన భారతి, రాష్ట్ర ఆటవీ శాఖ అభివృద్ధి డైరక్టర్ మంతెన యోగీంద్రకుమార్ (బాబు), ఉప సర్పంచ్ చంటిరాజు, పెన్మెత్స సీతారామరాజు, మాజీ సర్పంచ్ మంతెన లక్ష్మీ నర్సింహరాజు, నారాయణరాజు, మంతెన శ్రీనివాస్, సుందర్, పెన్మెత్స గీత, మ్యూజిక్ డైరక్టర్ నరైన్, గ్రామస్తులు పాల్గొన్నారు.

దాసాంజనేయ స్వామికి గంధ సింధూర పూజలు



ఆచంటలో దాసాంజనేయ త్రిరాత్రి మహోత్సవాలు

పెనుగొండ: ఆచంట కచేరీ సెంటర్‌లో దాసాంజనేయ స్వామి ఆలయం వద్ద త్రిరాత్రి మహోత్సవాలు ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా బుధవారం భారీ అన్న సమారాధన నిర్వహించారు. ఆలయ కమిటీ సభ్యులు, కొలిశెట్టి వీర వెంకట తాతారావు దంపతులు, బండి సూర్యనారాయణ దంపతులు దాసాంజనేయ స్వామికి లక్షతమలపాకు, గంధ సింధూర పూజలు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో తాళ్లూరి రామమోహనరావు, బుద్ధరాజు విద్యాసాగర్, కొలిశెట్టి వీర వెంకట తాతారావు, నంబూరి అంజిబాబు, గుబ్బల బోస్ పాల్గొన్నారు.

యువతి అదృశ్యంపై కేసు నమోదు

భీమవరం అర్బన్: భీమవరం రూరల్ పోలీస్ స్టేషన్ పరిధిలో యువతి అదృశ్యంపై బుధవారం పోలీసులు కేసు నమోదు చేశారు. వారు తెలిపిన వివరాల ప్రకారం దెయ్యాలతిప్ప గ్రామానికి చెందిన కె.ఏడుకొండలు కుమార్తె ఈ నెల 13న ఇంటి నుంచి బయటకు వెళ్లి మళ్లీ తిరిగి రాలేదని స్నేహితులు, బంధువులు ఇళ్ల వద్ద ఆమె కోసం వెతికినా ఆచూకీ లభించ లేదని తండ్రి కొల్లాడి ఏడుకొండలు పోలీసులకు ఫిర్యాదు అందజేశారు. హెడ్ కానిస్టేబుల్ పి. ఉమామహేశ్వరరావు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నారు.

ద్విచక్రవాహనం ఢీకొందని వ్యక్తి ఫిర్యాదు

సాక్షి, భీమవరం: భీమవరం వన్‌టౌన్‌లోని రైల్వే ఓవర్ బ్రిడ్జిపై నడిచి వెళ్తుండగా తనను గుర్తు తెలియని ద్విచక్రవాహనం ఢీకొందని కె.వెంకట బాలాజీ పోలీసులకు ఫిర్యాదు చేశారు. ఈనెల 10న ఘటన జరగగా బుధవారం ఫిర్యాదు అందిందని పోలీసులు తెలిపారు. బాధితుడి ఫిర్యాదు మేరకు ఎస్సై ఎస్.సత్యసాయి కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నారన్నారు.

పేకాట స్థావరంపై దాడి

ఉండి : ఉండి మండలం కోలమూరు ఆక్వా చెరువులపై నిర్వహిస్తున్న పేకాట స్థావరంపై మంగళవారం అర్ధరాత్రి ఎస్సై కె.గంగాధరరావు ఆధ్వర్యంలో పోలీసులు దాడి చేశారు. ఈ దాడిలో 15 మందిని అదుపులోకి తీసుకుని వారి వద్ద నుంచి రూ.1.02 లక్షలు నగదును స్వాధీనం చేసుకుని, వారిపై కేసు నమోదు చేసినట్లు పోలీసులు చెప్పారు.

క్లుప్తంగా

మండోదరమ్మ సన్నిధిలో ఉంగుటూరు ఎమ్మెల్యే



మండోదరమ్మను దర్శించుకున్న ఉంగుటూరు ఎమ్మెల్యే పుప్పాల వాసుబాబు

ఆకివీడు : గుమ్ములూరు గ్రామంలో నిర్వహిస్తున్న మండోదరమ్మ జాతర బుధవారం ముగిసింది. ప్రతి మూడేళ్లకొకసారి ఇక్కడ జాతర నిర్వహిస్తుంటారు. గ్రామంలోని ప్రతి గడపలో అమ్మవారికి నైవేద్యాలు సమర్పించారు. అమ్మవారిని ఉంగుటూరు ఎమ్మెల్యే పుప్పాల వాసుబాబు దర్శించి పూజలు నిర్వహించారు. అనంతరం ఆలయ కమిటీ ఆయన్ను సత్కరించింది. కార్యక్రమంలో గ్రామ పెద్దలు వానపల్లి బాబూరావు, యాళ్లబండి వెంకటేశ్వరరావు, యడ్లపల్లి తాతయ్య, చిక్కాల రామాంజనేయులు(చిన్నా), పుప్పాల పండు పాల్గొన్నారు.

వ్యవసాయ రంగానికి భారీగా నిధుల కేటాయింపు



భీమవరంలో మాట్లాడుతున్న శశిభూషణ్ రెడ్డి

సాక్షి, భీమవరం: వ్యవసారంగానికి కేంద్ర ప్రభుత్వం బడ్జెట్‌లో పెద్ద మొత్తంలో నిధులు కేటాయిస్తున్నట్లు భారతీయ జనతా కిసాన్ మోర్చా రాష్ట్ర అధ్యక్షుడు వంగలపూడి శశిభూషణ్ రెడ్డి చెప్పారు. బుధవారం భీమవరంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడారు. ఆక్వా రంగానికి కేంద్ర ప్రభుత్వం కోట్లాది రూపాయల నిధులను కేటాయిస్తున్నట్లు చెప్పారు. బీజేపీ జిల్లా అధ్యక్షుడు నార్ని తాతాజీ, కిసాన్ మోర్చా జిల్లా అధ్యక్షుడు అల్లూరి సాయిదుర్గ రాజు, జోనల్ ఇన్‌చార్జ్ కైరం అప్పారావు, జిల్లా ఇన్‌చార్జ్ అర్జున మురళి, కంచర్ల నాగేశ్వరరావు పాల్గొన్నారు

వాలీబాల్ టోర్నమెంట్ విజేత పండిత విల్లూరు జట్టు



వడలి వాలీబాల్ టోర్నమెంట్ విజేతలు

పెనుగొండ: వడలిలో నిర్వహించిన ఫ్రెండ్స్ వాలీబాల్ టోర్నమెంట్ హోరాహోరీగా సాగగా పోడూరు మండలం పండిత విల్లూరు జట్టు విజేతగా నిలిచింది. ఫైనల్‌లో పండిత విల్లూరు, వడలి లగాన్ జట్లు పోటీపడగా పండిత విల్లూరు విజయం సాధించింది. పండిత విల్లూరు జట్టుకు రూ.8వేలు, కప్, మెడల్స్ అందించారు. ద్వితీయ స్థానంలో నిలిచిన వడలి లగాన్ టీమ్‌కు రూ.5వేలు, తృతీయ స్థానంలో నిలిచిన దేవ టీమ్‌కు రూ.3వేలు నగదు బహుమతిగా అందించారు. టోర్నమెంట్ విజయవంతం కావడానికి సహకరించిన క్రీడాకారులకు, గ్రామస్తులకు కృతజ్ఞతలు తెలిపారు.

సినీ దర్శకుడు చందు మొండేటికి సత్కారం



గొరగనమూడిలో సినీ దర్శకుడు చందు మొండేటిని సత్కరించిన దృశ్యం

పాలకోడేరు: వర్ధమాన సినీ దర్శకుడు చందు మొండేటి బుధవారం గొరగనమూడిలోని మహంకాళమ్మ, పోతురాజు ఆలయాలను సందర్శించి పూజలు చేశారు. అనంతరం విలేకరులతో మాట్లాడుతూ తనకు మాజీ సర్పంచ్ చెల్లబోయిన పాపారావు మంచి మిత్రుడని, ఆయన దేవాలయాలను బాగా అభివృద్ధి చేశారన్నారు. తాను ఇప్పటికి నాలుగు సినిమాలకు దర్శకత్వం వహించానన్నారు. త్వరలో గీతా ఆర్ట్స్ నుంచి ఐదో సినిమాకు దర్శకత్వం వహించనున్నట్లు చెప్పారు. అనంతరం ఆయనను గొరగనమూడి మాజీ సర్పంచ్ చెల్లబోయిన పాపారావు, సర్పంచ్ గొట్టుముక్కల శివాజీ రాజు, విస్సాకోడేరు సర్పంచ్ బొల్లా శ్రీనివాస్, పంపన రామకృష్ణ, దొంగ వెంకటసురేష్, దిడ్ల రవి, ప్రవీణ, పంపన నాగబాబు, బల్ల పరమేష్, గాదిరాజు సూర్యనారాయణరాజు సన్మానించారు.

విచక్షణ రహితంగా ఎరువులు చల్లవద్దు

యలమంచిలి: వరి సాగులో రైతులు విచక్షణ రహితంగా ఎరువులు, పురుగు మందులు పిచికారీ చేయవద్దని మండల వ్యవసాయాధికారి చిందులూరి దేవి రైతులను కోరారు. యలమంచిలిలో బుధవారం ఆమె పర్యటించి వరి చేలను పరిశీలించారు. ఈ సందర్భంగా ఆమె రైతులతో మాట్లాడుతూ అవసరం మేరకే ఎరువులు వాడాలని చెప్పారు. రైతులు సేంద్రీయ వ్యవసాయానికి ప్రాధాన్యత ఇవ్వాలని కోరారు. సేంద్రీయ వ్యవసాయ సాగు కారణంగా పెట్టుబడి తగ్గడమే కాకుండా నాణ్యమైన ఆహార ఉత్పత్తులు వస్తాయన్నారు. తద్వారా ప్రజల జీవన ప్రమాణం పెరుగుతుందన్నారు.

యనమదుర్రులో అమ్మవార్ల జాతర

భీమవరం అర్బన్: భీమవరం మండలంలోని యనమదుర్రులోని మొగల్లమ్మ, మహంకాళమ్మ అమ్మవార్ల జాతరను బుధవారం వైభవంగా నిర్వహించారు. సర్పంచ్ బూరబత్తుల రామ్మూర్తి, ఉప సర్పంచ్ తిరుమల విజయరామ్, కోఆప్షన్ సభ్యుడు బద్దా శాంతారామ్ పర్యవేక్షణలో అమ్మవార్ల గరగలను డప్పు వాయిద్యాలతో, మేళ తాళాలతో, బాణసంచాతో వైభవంగా ఊరేగించారు. అధిక సంఖ్యలో భక్తులు అమ్మవార్లను దర్శించుకుని తీర్థ ప్రసాదాలను స్వీకరించారు. భక్తులకు ఎటువంటి అసౌకర్యం కలగకుండా ఏర్పాట్లను ఉత్సవ కమిటీ సభ్యులు పర్యవేక్షించారు.

ఘనంగా నాగారమ్మ జాతర



విద్యుద్దీపాలంకరణలో నాగారమ్మ ఆలయం

నరసాపురం: పట్టణంలోని 31వ వార్డు చినమామిడిపల్లిలోని నాగారమ్మవారి జాతర బుధవారం ఘనంగా నిర్వహించారు. బుట్టబొమ్మలు, ఆసాదుల నృత్యాలతో, బాణసంచా కాల్పులతో వైభవంగా జాతర ఉత్సవాన్ని నిర్వహించారు. జాతర సందర్భంగా అమ్మవారికి ప్రత్యేక అలంకరణ చేశారు. భక్తులు పెద్ద సంఖ్యలో హాజరై పూజలు చేశారు. గురువారంతో అమ్మవారి జాతర ఉత్సవాలు ముగియనున్నాయి.

గంగాలమ్మ ఆలయ వార్షిక ఉత్సవాల్లో అన్నసమారాధన



ప్రత్యేక అలంకరణలో పూజలు అందుకుంటున్న గంగాలమ్మ అమ్మవారు

నరసాపురం రూరల్: మండలంలోని ఎల్బీచర్ల గంగాలమ్మవారి వార్షికోత్సవాన్ని పురస్కరించుకుని బుధవారం అన్నసమారాధనను నిర్వహించారు. అమ్మవారికి భక్తులు నైవేద్యాలు సమర్పించుకుని మొక్కులు తీర్చుకున్నారు. ఈ సందర్భంగా నిర్వహించిన అన్నసమారాధనలో పెద్ద ఎత్తున భక్తులు పాల్గొన్నారు. తోట నాగేశ్వరరావు వ్యవసాయ క్షేత్రంలో వెలసిన ఈ అమ్మవారి వార్షికోత్సవం వైభవంగా నిర్వహించారు. ఆలయ కమిటీ నిర్వాహకులు ఏర్పాట్లను పర్యవేక్షించారు.

వృద్ధులకు దుస్తులు అందజేత



వృద్ధులకు వస్త్రాలు పంపిణీ చేస్తున్న దృశ్యం

పాలకొల్లు అర్బన్: పెదగరువు ప్రాథమిక పాఠశాల ఆవరణలో మంతెన అప్పారావు జ్ఞాపకార్థం గ్రామంలోని 65 మంది వృద్ధులకు బుధవారం నూతన వస్త్రాలు పంపిణీ చేశారు. పాఠశాల హెచ్ఎం నిల్లా సురేష్‌బాబు, మంతెన రాంపండు, గ్రామ పెద్దలు, పీఎంసీ సభ్యులు పాల్గొన్నారు.

భార్యాపిల్లలపై పెట్రోలు పోసి నిప్పంటించిన భర్త అరెస్ట్

భీమవరం అర్బన్: భీమవరం మండలంలోని అనాకోడేరులో మంగళవారం భార్య పిల్లలపై పెట్రోలు పోసి నిప్పంటించిన భర్త తానింకి సురేష్‌ను బుధవారం పోలీసులు అరెస్టు చేశారు. నిందితుడిని రిమాండ్‌కు పంపించినట్లు ఎస్సై వి. అప్పలరాజు తెలిపారు.

సంక్షేమంతోపాటు అభివృద్ధికి ప్రాధాన్యత

యలమంచిలి: రాష్ట్ర చరిత్రలో కనివినీ ఎరుగని రీతిలో సంక్షేమ పథకాలను అమలు చేస్తూనే అభివృద్ధి పథకాలకు ప్రభుత్వం ప్రాధాన్యత ఇస్తోందని జెడ్పీ చైర్మన్, వైఎస్సార్ సీపీ పాలకొల్లు నియోజకవర్గ ఇన్‌చార్జి కవురు శ్రీనివాస్ చెప్పారు. యలమంచిలిలంకలో జిల్లా పరిషత్ నిధులతో నిర్మించిన సీసీ రోడ్డును బుధవారం ఆయన ప్రారంభించారు. ప్రజలంతా రాష్ట్రంలో అమలవుతున్న అభివృద్ధి, సంక్షేమ పథకాలను గమనించి జగనన్నకు బాసటగా నిలవాలని కోరారు. ఈ కార్యక్రమంలో సర్పంచ్ వల్లభు సాయి వెంకట నరసింహారావు, ఎంపీపీ రావూరి వెంకటరమణ వైఎస్సార్ సీపీ నాయకులు పాల్గొన్నారు.